పత్రికాప్రకటన                                                        కాకినాడ జనవరి 20, 2020.

స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు, వినతులను సత్వరం పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద సమావేశపు హాలులో నిర్వహించిన స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలక్టరు డి.మురళీధర్ రెడ్డి, జెసి జి.లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, బి.సి కార్పోరేషన్ ఇడి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి 528 మంది అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు. ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అర్జీదారులకు గడువు లోపు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందనలో రెవెన్యూ 450, సివిల్ సప్లయి-4, రూరల్ హౌసింగ్-10, ప్రజాసాధికార సర్వే-6, ఆధార్-18, డిఆర్‌డిఏ పింఛన్లు-16. కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్-13, వైఎస్ఆర్ భీమా-10, హౌసింగ్ 1, అర్జీలు ప్రజల నుండి వచ్చాయి. ఇళ్లు, ఇళ్లస్థలాలు కావాలని పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కుటుంబ, భూమి తగాదాలు పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధి కల్పించాలని, అర్జీలు రాగా వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలక్టర్, జాయింట్ కలక్టర్, జాయింట్ కలక్టరు-2 లు అందజేసారు.

మండపేటకు చెందిన యడ్లకోమల రాణి తన తల్లికి ప్రభుత్వం ఇంటిస్థలం మంజూరు చేసారు. 2009 సంవత్సరంలో పట్టా ఇచ్చారని ప్లాట్ నెం.15546ని స్థలం చూపించలేదని తల్లిమరణించినందున పట్టా తన పేరున మార్చి స్థలం చూపించాలని కలక్టరుకు అర్జీని అందజేయగా మండపేట తాహసిల్దారును తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు.

పి.గన్నవరం మండలం రాజులపాలెం గ్రామానికి చెందిన తాటికాయలశివాజీ తాటికాయల అనంతలక్ష్మి, వేపకాయల నాగశేషకుమారి, తదితరులు రొయ్యలచెరువులు వేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి స్పందనలో ఫిర్యాదు చేయగా సంబంధిత తాహసిల్దారు వచ్చి చెప్పినప్పటికి బోరుతో ఉప్పునీరు రొయ్యల చెరువులు సాగు చేస్తున్నందున వరి, కొబ్బరితోటలు నాశనమగుచున్నవని రొయ్యల సాగు నిలుపుదల చేయాలని కోరుతూ కలక్టరుకు ఫిర్యాదు చేయగా మత్స్యశాఖ జెడిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు.

కడియం మండలం కడియపులంకకు చెందిన బత్తుల సూర్యచంద్రరావు 1981 నుండి డోర్ నెం.6-264లో నివాసముంటున్నానని కరెంట్ సరఫరా అప్పటినుండే జరుగుచున్నదని, తన ఇంటి సరిహద్దులో ఉన్నవారికి యాజమాన్యపు హక్కులు గల పట్టాలు మంజూరు చేసారని అప్పటి నుండి సదరు పట్టా ఆస్తిని అనుభవిస్తున్నామని 1986లో వచ్చిన వరదలకు పట్టా కొట్టుకొని పోగా 2017లో తాహసిల్దారు నకలు పట్టా ఇచ్చారని అప్పటి నుండి ఇంటిపన్ను చెల్లిస్తున్నామని పంచాయితీ వారు తన పేరుకు బదులుగా వేరే వారి పేరున ప్రస్తుతం పన్ను ఇచ్చారని న్యాయం చేయాలని కలక్టరుకు అర్జీని అందజేయగా సంబంధిత తాహసిల్దారును పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కాకినాడకు చెందిన పితానిరాము ఎర్రబాట ఎడిటర్ సర్పవరం ఎన్‌టిఆర్ విగ్రహం నుండి అచ్చంపేట జంక్షన్ వరకు గల రహదారిఆక్రమణల వలన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, రహదారి ఇరువైపుల ఆక్రమించి మధ్యలో డివైడర్ కి అనధికార ప్లెక్సీలు పెడుతున్నారని ఎస్ఆర్ఎమ్‌టి మాల్ వద్ద అనధికార పార్కింగ్ చేస్తున్నారని వీటిని పరిష్కరించాలని కలక్టరుకు ఫిర్యాదు చేయగా కాకినాడ మున్సిపల్ కమీషనర్‌ను , డిపిఓను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి రాజేశ్వరరావు బిసి ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కాకినాడ రూరల్ మండలంలో 6గ్రామ పంచాయితీల్లో లోకల్ బాడీ లేక పోవుట వలన పారిశుద్యం లేక దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని కలక్టరుకు ఫిర్యాదు చేయగా పిడిఓను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు.

సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామానికి చెందిన గోవాకాంతం తన తండ్రి మిలటరీ సర్వీసు చేసి రిటైర్డు అయ్యారని ప్రభుత్వం వారు 2.30 ఎకరాల భూమి ఇచ్చారని, సదరు భూమిని కుటుంబ సభ్యులు సాగు చేసి రెండు పంటలుపండించుకొంటున్నామని, తన పొలంను ఆక్రమించి మట్టి త్రవ్వి అమ్ముకుంటున్నారని న్యాయం చేయాలని జెసి కి ఫిర్యాదు చేయగా తాహసిల్దారు సామర్లకోటను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు ఆదేశించారు.

పి.గన్నవరంకు చెందిన బొరుసులక్ష్మణరావు కొత్తపేట తాహసిల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ 2019వ సంవత్సరంలో పి.గన్నవరం బదిలి అయ్యానని అప్పటి నుండి ఎస్‌పిపి పంపక జీతభత్యాలు లేవని జెసికి ఫిర్యాదు చేయగా కొత్తపేట తాహసిల్దారును పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)